ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 22.05.2024 సమయం: 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. ఆంధ్రప్రదేశ్ లో ఏర్పడే కొత్త ప్రభుత్వ సహకారంతో రెండు రాష్ట్రాలు అభివృద్ధి సాధించేలా కృషి చేస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు.
2. రాష్ట్ర రైతులను అన్ని విధాలా ఆదుకునేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉన్నా, రాష్ట్రప్రభుత్వం తమ వ్యతిరేక వైఖరితో రైతులకు నష్టం కలిగిస్తోందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆరోపించారు.
3. రాష్ట్రంలో వివాదాల్లో ఉన్న ఆలయ భూముల పరిష్కారానికి గట్టి చర్యలు తీసుకోవాలని దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు.
4. రాష్ట్రవ్యాప్తంగా ధాన్యం కొనుగోలు ముమ్మరంగా కొనసాగుతోంది.

CM-తిరుమల:

ఆంధ్రప్రదేశ్లో ఏర్పడే కొత్త ప్రభుత్వ సహకారంతో , రెండు తెలుగు రాష్ట్రాలు అభివృద్ధి సాధించేలా కృషి చేస్తానని , రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ ఉదయం తిరుమల శ్రీవెంకటేశ్వర స్వామి వారిని ముఖ్యమంత్రి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. అనంతరం రంగనాయకుల మండపంలో ముఖ్యమంత్రి దంపతులకు వేద పండితులు ఆశీర్వచనం పలుకగా, అధికారులు తీర్థప్రసాదాలు అందజేసి శేష వస్త్రాన్ని , శ్రీవారి జ్ఞాపికను అందజేశారు. అనంతరం ముఖ్యమంత్రి మీడియాతో మాట్లాడుతూ, త్వరలో ఆంధ్రప్రదేశ్లో ఏర్పాటు అయ్యే కొత్త ప్రభుత్వ సహకారంతో, రెండు రాష్ట్రాల మధ్య సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు. తిరుమలలో, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరఫున కళ్యాణ మండపం, వసతి గృహం ఏర్పాటుకు, నూతన ప్రభుత్వ సహకారం తీసుకుంటామన్నారు.

----MSL

**KISHAN REDDY:**

రాష్ట్ర రైతులను అన్ని విధాల ఆదుకునేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉన్నా , కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలతో వారికి నష్టం చేస్తోందని కేంద్ర పర్యాటక శాఖ మంత్రి , BJP రాష్ట్ర అ ధ్యక్షులు కిషన్ రెడ్డి ఆరోపించారు. సన్న , దొడ్డు రకాలనే తేడా లేకుండా కల్లాల్లోని ధాన్యానికి 500 రూపాయిలను ఇవ్వాలని డిమాండు చేశారు. ఎంత పెద్దమొత్తంలో అయినా కేంద్ర ప్రభుత్వం ధాన్యాన్ని తడిసినా రంగుమారినా , కేంద్ర ప్రభుత్వం మద్దతు ధరకే కొనుగోలు చేస్తుందని స్పష్టం చేశారు. హైదరబాద్ లో కొద్ది సేపటి క్రితం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం రైతులను మరోసారి మోసగిస్తోందని ఆరోపించారు. రెండు లక్షల రూపాయిల పంట రుణాల మాఫీ , కౌలు రైతులకు 15 వేలరూపాయిలు , వరి పంటకి క్వింటాలుకు 500 రూపాయిల బోనస్ ఇస్తామన్న కాంగ్రెసు పార్టీ అధికారంలోకి వచ్చాక , హామీలను అమలు చేయలేదని ఆరోపించారు.

---- MSL

ఆలయ భూములు – పాస్ పుస్తకాలు

రాష్ట్రంలో వివాదాల్లో ఉన్న ఆలయ భూముల పరిష్కారానికి గట్టి చర్యలు తీసుకోవాలని అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు. ఆలయ భూముల కబ్జాలను అడ్డుకునేందుకు జియో ట్యాగ్ ను చేయాలని కూడా ఆమె అన్నారు. ఆక్రమణకు గురైన ఆలయ భూములను స్వాధీనం చేసుకుని, పాస్ పుస్తకాలు జారీ చేయాలని ఆదేశించారు. రాష్ట్రంలోని ప్రముఖ దేవాలయాలు నిరంతరం సీసీ కెమెరాల నిఘాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆలయ ప్రాంతాల్లో పర్యాటకాన్ని అభివృద్ధి చేసేందుకు ఆయా ఆలయాల ప్రాశస్థం, స్థల పురాణాలపై తెలుగుతో పాటు ఇంగ్లీష్, హిందీ భాషల్లో వెబ్ సైట్లు రూపొందించాలని మంత్రి సూచించారు.

(డెస్క్)

పట్టభద్రుల ఉప ఎన్నిక-భద్రాద్రి కొత్తగూడెం

ఈనెల 27 న జరిగే వరంగల్- ఖమ్మం- నల్గొండ శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నిక పోలింగ్ కోసం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 55 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసిననట్లు జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా తెలిపారు జిల్లా కేంద్రంలోని శ్రీరామచంద్ర సైన్స్ అండ్ ఆర్ట్స్ కాలేజీ ఆవరణలోని పోలింగ్ సామగ్రి పంపిణీ కేంద్రాన్ని ఆమె సందర్శించారు. పోలింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు, ఇతర ఏర్పాట్లపై సమీక్షించారు.

పీటీసీ...భద్రాద్రి కొత్తగూడెం.

ఏసీపీ...అరెస్ట్

ఆదాయానికి మించిన ఆస్తులు కలిగి , అవినీతి ఆరోపణలపై అరెస్టయిన హైదరాబాద్ సీసీఎస్ ఏసీపీ ఉమా మహేశ్వరరావును ఏసీబీ అధికారులు ఈరోజు న్యాయస్థానంలో హాజరుపరుస్తారు. అవినీతి నిరోధక శాఖ అధికారులు నిన్న ఆయన ఇంటితో పాటు బంధుమిత్రుల ఇళ్లల్లో , మొత్తం 14 చోట్ల ఏకకాలంలో జరిపిన సోదాల్లో పెద్దఎత్తున నగదు పట్టుబడింది.

పీటీసీ...హైదరాబాద్

భాగ్యరెడ్డి

సమాజంలో అణగారిన వర్గాలకు మెరుగైన విద్యను అందించిన మహనీయుడు భాగ్యరెడ్డి వర్మ అని పలువురు ఘనంగా నివాళులర్పించారు. ఆయన 136వ జయంతిని ఈవేళ రాష్ట్రవ్యాప్తంగా అధికారికంగా నిర్వహిస్తున్నారు. కామారెడ్డి జిల్లా కలెక్టరేట్ లో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.

ఆదిలాబాద్ లో ఎం.వి.భాగ్యరెడ్డి వర్మ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ రాజర్షి షా పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఎస్.సి కార్పొరేషన్ అధికారి సునిత తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.
(పి.టీ.సీ - రాజన్న సిరిసిల్లా, ఆదిలాబాద్)

**ధాన్యం**

రాష్ట్రవ్యాప్తంగా ధాన్యం కొనుగోలు ముమ్మరంగా సాగుతోంది. ఇటీవల వర్షాల వల్ల మొలకెత్తిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయాలన్న ప్రభుత్వ సూచనల మేరకు ఈ కొనుగోలు ప్రక్రియ కొనసాగుతోంది. నిర్ణీత గడువు ప్రకారం ఈనెలాఖరునాటికి సాధ్యమైనంత మేరకు రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేయాలని ప్రభుత్వం ఆదేశించింది.

**ధాన్యం సేకరణ**

రాష్ట్రంలో రబ్బీ సీజన్ కు సంబంధించి మొన్నటి వరకు 37.59 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్టు పౌరసరఫరాల సంస్థ ఒక ప్రకటనలో తెలిపింది. గత ఏడాది ఇదే సమయంలో కొనుగోలు చేసిన ధాన్యం కంటే ఇది 3.62 లక్షల టన్నులు అదనమని పేర్కొంది.
(డెస్క్)

ధాన్యం కొనుగోలు

అసిఫాబాద్ జిల్లాలో రైతుల నుంచి ధాన్యం కొనుగోలు ప్రక్రియను నిర్ణీత గడవు ప్రకారం , ఈ నెల 31వ తేదీలోగా పూర్తి చేయాలని రాష్ట ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి కృష్ణ ఆదిత్య అధికారులను ఆదేశించారు. ఈ అంశంపై సంబంధిత అధికారులతో ఆయన నిన్నసమీక్షించారు.

పీటీసీ...అసిఫాబాద్

**ధాన్యం – భద్రాద్రి కొత్తగూడెం**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 136 కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటి వరకు లక్షా 24వేల టన్నుల ధాన్యం సేకరించినట్టు జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా చెప్పారు. రైతుల ఖాతాల్లో 24 కోట్ల రూపాయలు జమచేసినట్లు నిన్న జరిగిన సమీక్ష సమావేశంలో తెలిపారు. జిల్లా ప్రత్యేక అధికారి సురేందర్ మోహన్ మాట్లాడుతూ.... ధాన్యంలో తేమ శాతం ఉన్నప్పటికి కొనుగోలు చేయాలని, ఈ ప్రక్రియను ఈ నెలాఖరులోగా పూర్తిచేయాలని సూచించారు.
(పీటీసీ – భద్రాద్రి కొత్తగూడెం)

ధాన్యం-నిర్మల్

నిర్మల్ జిల్లోలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను సాగునీటి శాఖ కమిషనర్, జిల్లా ప్రత్యేకాధికారి ప్రశాంత్ పాటిల్ ఈ ఉదయం సందర్శించారు. వర్షాలు పడే అవకాశం ఉన్నందున తూకం వేసిన ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని, సంబంధిత ధాన్యానికి వెంటనే రైతులకు డబ్బులు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు.
పీటీసీ...నిర్మల్

నకిలీ విత్తనాలు

ఆసిఫాబాద్ లో నకిలీ విత్తనాలను అరికట్టేందుకు ప్రత్యేక బృందాలతో నిఘా ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ సురేష్ కుమార్ తెలిపారు. అక్రమార్జనే ధ్యేయంగా కొంతమంది నకిలీ విత్తనాలను విక్రయిస్తున్నారని, కొన్ని కంపెనీలు కాలం చెల్లిన విత్తనాలను రీసైక్లింగ్ చేసి కొత్త విత్తనాలుగా చలామణిలోకి తెస్తున్నాయని అన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని విత్తన దుకాణాలలో తనిఖీలు చేపట్టేలా పోలీసు అధికారులకు ఆదేశాలను జారీ చేసినట్లు ఆయన చెప్పారు.

పీటీసీ...ఆసిఫాబాద్

**వాతావరణం**

రాష్ట్రంలోకి నైరుతి రుతుపవనాలు వచ్చే నెల మొదటి వారంలో ప్రవేశిస్తాయని భారత వాతావరణ శాఖ తెలియజేసింది. రుతుపవనాలు ఈ నెలాఖరుకు కేరళను తాకుతాయని పేర్కొంది. కాగా వచ్చే నాలుగు రోజుల్లో రాష్ట్రంలో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడతాయని ఆ శాఖ పేర్కొంది.

(డెస్క్)

ధరణి-రంగారెడ్డి

రంగారెడ్డి జిల్లాలో అసరిష్కృతంగా ఉన్న ధరణి దరఖాస్తుల పరిశీలన ను వేగవంతం చేయాలని, పొరపాట్లకు ఆస్కారం లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ శశాంక సంబంధిత అధికారులకు సూచించారు. ఈ నెల 31 తేదీ వరకు పెండింగ్ సమస్యలు పరిష్కరించేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని నిన్న కొంగర కలాన్ లో సమీక్ష సమావేశంలో సూచించారు.

పీటీసీ...రంగారెడ్డి

**అథ్లెటిక్స్**

జనగామ జిల్లాస్థాయి అథ్లెటిక్స్ ఎంపిక ఈ నెల 25న నిర్వహిస్తామని, ఎంపికైన క్రీడాకారులు వచ్చే నెల 6,7 తేదీల్లో అనంతపూర్ లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని జిల్లా అథ్లెటిక్స్ అసోషియేషన్ అధ్యక్షుడు వెంకటనారాయణ గౌడ్ తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు ఆరోజు ఉదయం 9 గంటలకు ధృవీకరణ పత్రాలతో జనగామలోని ధర్మసంచ మినీస్టేడియానికి రావాలని సూచించారు.

(పీటీసీ-జనగామ)

**ఎడ్ సెట్**

రాష్ట్రవ్యాప్తంగా రేపు ఎడ్ సెట్ నిర్వహిస్తారు. ఇందుకోసం 79 పరీక్ష కేంద్రాలు ఏర్పాటయ్యాయి. ఆంధ్రప్రదేశ్ లో అభ్యర్థుల సౌకర్యార్థం విజయవాడ, కర్నూలు లో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు, మధ్యాహ్నం 2 నుంచి 4 గంటల వరకు ఈ ప్రవేశ పరీక్ష జరుగుతుంది.
(డెస్క్)

**ఎక్సైజ్**

గత ప్రభుత్వం ఎక్సైజ్ శాఖకు పడిన బకాయలను తమ ప్రభుత్వం చాలా వరకు చెల్లించిందని ఆ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు చెప్పారు.
(డెస్క్)